క్లుప్తంగా

ఐటీడీఏ పీఓ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పీఓ రాహుల్

భద్రాచలం: భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ జన్మదిన వేడుకలను ఐటీడీఏ యూనిట్ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో పీఓ కేక్ కట్ చేశారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది ఆయనకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఏఓ సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడీఎంహెచ్ఓ సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో చైతన్య, ఏరియా ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హరీష్, డీఎంజీసీ సమ్మయ్య, హెచ్ఎన్‌టీసీ ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన నాయకులు



కేటీఆర్‌తో రాంప్రసాద్

భద్రాచలంటౌన్: భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్‌లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన స్వగృహంలో మంగళవారం కలిశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేసే వరకు పోరాటాలు చేయాలని కేటీఆర్ సూచించినట్టు వారు తెలిపారు.



కేటీఆర్‌తో సతీష్‌రెడ్డి

పినపాక: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి కలిశారు. ఆయనతోపాటు నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెక్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

భద్రాచలంఅర్బన్: పట్టణానికి చెందిన వేముల తన్మయికి పాఠ్య, నోట్ పుస్తకాలు, ఇతర స్టేషనరీ ఖర్చుల కోసం వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, కో ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ రూ.5,000 మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గుడుమాసు సత్యనారాయణ, సంకా కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వానొచ్చెనంటే.. వరదొచ్చినట్టే..



కరకగూడెంలోని ఓ ఇంటి ఆవరణలోకి చేరిన వరద నీరు

చిన్న వర్షం వచ్చినా వీధులన్నీ చెరువులే..

- నానా అవస్థలు పడుతున్న ప్రజలు
- సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేక నిత్య నరకం
- ఉన్నచోట అస్తవ్యస్తంగా నిర్వహణ

కరకగూడెం: సాధారణ వర్షం వచ్చినా.. మండలంలోని కొన్ని ప్రాంతాల్లోని ప్రజలకు గుండెల్లో దడపుడుతోంది. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్నచోట నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలకు నిత్య నరకాన్ని చూపుతోంది. దశాబ్దాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎన్ని ఎన్నికలు వచ్చినా ప్రజలకిచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోవడంతో వారి గోడును పట్టించుకునే నాథుడు కరువయ్యాడు.

నిధుల లేమితో సతమతం....

డ్రెయినేజీ వ్యవస్థ లేని ప్రాంతాలతో పాటు ఉన్న చోట డ్రెయినేజీ నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారింది. పూడికతీత పనులు సరిగా జరగకపోవడం కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో వర్షం, మురుగునీరు కలిసి రోడ్లపైకి వస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులను ప్రశ్నించగా పంచాయతీలకు నిధులు లేకపోవడంతో నిర్వహణ భారంగా మారిందని నిధులు లేక పనులు చేపట్టలేకపోతున్నామని వాపోతున్నారు. నిధుల లేమి కారణంగా ఈ ప్రాథమిక సమస్యను కూడా పరిష్కరించలేని దుస్థితి ఏర్పడిందని ప్రజలు మండిపడుతున్నారు. డ్రెయినేజీ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులకు గతంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేశారు. పలుమార్లు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. ఎన్నికల సమయంలో నాయకులు సమస్య పరిష్కరిస్తామంటూ హామీలు గుప్పించారు. కానీ ఎన్నికలు ముగియగానే వారి హామీలు నీటి మూటలయ్యాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

బంగారుగూడెంలో..



చిత్తడిగా మారుతున్న వీధులు

వర్షం కురిసిన వెంటనే వీధులన్నీ చిత్తడిగా మారిపోతాయి. డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి ఉబికి కొన్ని చోట్ల నెలల తరబడి అలాగే నిలిచిపోతోంది. మురుగునీరు నిలిచిపోయి దోమలకు ఇతర విష కీటకాలకు ఆవాసంగా మారడంతో వ్యాధుల బారిన పడుతున్నామని పలువురు లబోదిబోమంటున్నారు. కొన్నిచోట్ల రోడ్లన్నీ బురదమయం కావడంతో పాఠశాలలకు వెళ్లే పిల్లలు పనికి వెళ్లే కూలీలు, మార్కెట్‌కు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు కూడా జారిపడి ప్రమాదాలకు గురవుతుండగా ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసర సరుకులు, విలువైన పత్రాలు పాడైపోతున్నాయి.



కరకగూడెం ఎస్సీ కాలనీలో..

సరుకులు పాడవుతున్నాయి



చిన్న వర్షానికే వీధులన్నీ బురదమయం అవుతున్నాయి. నిలిచిన మురుగునీటితో వ్యాధులు వస్తున్నాయి. చిన్నపాటి కష్టం కురిసిన డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ లేకపోడంతో ఇళ్లలోకి వరద నీరు చేరి నిత్యవసర సరుకులు, విలువైన పత్రాలు పాడైపోతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి నిధుల లేమి ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. దీనిని శాశ్వతంగా పరిష్కరించాలి.

– ముంజాల చిన్న మల్లయ్య, కరకగూడెం

పాలకులు దృష్టి సారించాలి



పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. డ్రెయినేజీ సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపి వరద ప్రభావిత గ్రామాల్లో డ్రెయినేజీలు నిర్మించి మురుగునీటి మార్గాలను శుభ్రం చేసి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యకరమైన, సురక్షితమైన జీవనం ప్రతీ పౌరుడి ప్రాథమిక హక్కు అని గుర్తుచేస్తూ కష్టాలపై ప్రభుత్వాలు దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలి.

– తోలెం రమేష్, బంగారుగూడెం

వసతుల కల్పనకు మరింత సహకారం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు మరింత సహకారమందిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పుసాక, పినపాక, అంజనాపురం, మోరంపల్లి బంజర గ్రామాలలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ఆయన ప్రారంభించారు. జోరువానలో కూడా ఎమ్మెల్యే పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, ఎంపీడీఓ జమలారెడ్డి, ఎంపీఓ బాలయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణాత్మక శిక్షణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

దమ్మపేట: మండలపరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల, గిరిజన గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలలు, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల్లో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో కె.లక్ష్మారెడ్డి ఆర్థిక సౌజన్యం, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో విద్యార్థులకు ప్రేరణాత్మక శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఉన్నత విద్యాభ్యాసంతో పాటుగా ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఉపన్యాసకులు శ్రీరామ్, సుధాకర్, వరుణ్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, భయం లేకుండా నలుగురిలో మాట్లాడటం, జీవిత లక్ష్యాలను ఎంపికచేసుకోవడం, భావోద్వేగాల నియంత్రణ, సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికిషోర్ రెడ్డి, ఏటీడీఓ చంద్రమోహన్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25 నుంచి క్రీడాపోటీలు

ములకలపల్లి: కమలాపురం ఆశ్రమ పాఠశాలలో అండర్ 14, 17 బాలబాలికల విభాగంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ జి. సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీలో పీఈటీలతో మంగళవారం పోటీల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25న బాలికలకు, 26న బాలురకు పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలు పాల్వంచలో జరుపనున్న జోనల్ పోటీలకు ఎంపికవుతారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, నాగ ప్రత్యూష, సురేష్, నిర్మల, ప్రశాంతి, దుర్గ ఉన్నారు.

ప్రధాన రహదారికి మట్టితో మరమ్మతులా?



గుంతల్లో మట్టి పోయిస్తున్న సిబ్బంది

అశ్వాపురం: నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారికి మట్టితో మరమ్మతులా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని మొండికుంట నుండి అశ్వాపురం వరకు మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో మంగళవారం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో మట్టితో గుంతలు పూడ్చివేశారు. గుంతల్లో మట్టి పోస్తే నాలుగైదు రోజులకే లేచిపోతుందని, వర్షం కురిస్తే ప్రాంతం బురదగా మారుతుందని వాహనదారులు వాపోతున్నారు. తారు వేయకుండా మట్టితో పూడ్చడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రాకపోకలు నిలిపివేస్తున్న అధికారులు

ములకలపల్లి: వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.మధుప్రసాద్ సూచించారు. ఈ మేరకు పాతూరు, కుమ్మరిపాడు, వీకే. రామవరం గ్రామశివార్లలో వాగులపై నిర్మించిన లో లెవల్ చప్టాలను మంగళవారం పరిశీలించారు. ఆయా ప్రదేశాల్లో ట్రాక్టర్లు అడ్డు పెట్టి, రాకపోకలను నిలిపివేశారు. ఎస్సై మాట్లాడుతూ .. ఉధృతి తగ్గే వరకూ చప్టాలు దాటవద్దని సూచించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో హాజరైన విద్యార్థులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఉపాధ్యాయ విద్యా కళాశాల (గిరిజన సంక్షేమ శాఖ) బీఈడీ 2004–2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మంగళవారం పట్టణంలోని ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం అప్పటి కళాశాల ప్రిన్సిపల్ ఎమ్.ప్రభుదయాల్ అధ్యాపకులు సుధాకర్, గోపి వరప్రసాద్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి జయబాబు, కనిగిరి రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, సీతారామమ్మ, మంగ తాయారు, కూరం పద్మ, శేఖర్, రమేష్, హనుమంత్, హేమ చందర్, గోపాల్ రాజ్, తలండి లక్ష్మణ్, నాగేశ్వరరావు, పరమయ్య, చందర్, వీరేందర్, వెంకటేశ్వర్లు, సిద్దేశ్వరరావు, సుబ్బారావు, శేషు మాంబా, వెంకట కుమారి, సత్యవతి, లీలావతి, కృష్ణవేణి, చిన్నబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు దోహదం



అవగాహన కల్పిస్తున్న ఏటీఓ పూర్ణచందర్‌రావు

మణుగూరు రూరల్ : యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) దోహదపడుతుందని మణుగూరు స్టాఫ్ ఏటీఓ పూర్ణచందర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని వాగుమల్లారం ప్రాంతంలో చాతుర్య ఇంజనీరింగ్ వర్క్స్ షాప్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటీసీలో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటీఐ ఏటీఓ నర్సయ్య, ఏటీసీ స్టాఫ్ రాజేందర్, శివకుమార్, సునధ్, చాతుర్య ఇంజనీరింగ్ వర్క్స్ ప్రొప్రైటర్ కందిమళ్ల దేవదానం, కార్మికులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ‘ఆశా’ల ధర్నా



గుండాలలో..



అశ్వారావుపేటరూరల్: వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

బూర్గంపాడు: కనీస వేతనం పెంచాలని, తమ సమస్యలు పరిష్కరించాలని మోరంపల్లి బంజర పీహెచ్‌సీ వద్ద ఆశావర్కర్లు మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ధర్నా చేపట్టి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిసాహితికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం, బుచ్చమ్మ, తారాదేవి, సుగుణ, రత్న కుమారి, బాయమ్మ, భారతి, నాగమణి ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు భారతి, తిరుపతమ్మ, చిలకమ్మ, విష్ణు, రత్న కుమారి, రాధా, రమణ, సుభాని, వెంకాయమ్మ పాల్గొన్నారు.

దమ్మపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు నిరసన తెలిపారు. నాయకులు పిట్టల అర్జున్, సునీత, రజినీ, రాధ, ధనలక్ష్మి, మణి, వరలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: పెండింగ్ లేకుండా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి రవితేజ ఆశా కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు.

గుండాల: స్థానిక పీహెచ్‌సీ ఎదుట ఆశాకార్యకర్తలు ధర్నా నిర్వహించి, వైద్యాధికారి సుధీర్‌కు వినతిపత్రం అందించారు. వద్ద సుశీల, పూనేం సరోజ, ఊకె విజయలక్ష్మి, లక్ష్మీనరసమ్మ కల్తీ వసంత ,వినోద, ఈశ్వరి ఈసం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: ఆశాల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగపేట పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షురాలు నల్లి సుజాత, కొర్రి పద్మ, అన్నవరపు శైలజ తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతులు తప్పనిసరి

అశ్వారావుపేటరూరల్: వినాయక చవితి నేపథ్యంలో ఉత్సవ కమిటీ బాధ్యులు మండలపాలకు పోలీస్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై టి.యయాతీ రాజు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ.. మండపాలు, కమిటీ బాధ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని, ఆ తర్వాత అనుమతుల మంజూరు చేస్తామన్నారు. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

నవరాత్రి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

అశ్వారావుపేటరూరల్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. అశ్వారావుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లోగల శ్రీ వినాయక ఆలయం వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోకల హరీష్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు బాలేపల్లి నాగరాజు, శీమకుర్తి జిజేంద్ర, పోలేపల్లి రామారావు, అప్పారావు, నాగబాబు, రఘురాం, సత్యనారాయణ ఉన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు..



ఆలయంలో భక్తుల సందడి

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలోని ఆఖరి మంగళవారం ముత్యాలమ్మ ఆలయంలో మహిళలకు అమ్మవారి తాంబూలం అందజేయడం ఆనవాయితీ. ఈ మేరకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

దమ్మపేట : మండలంలోని నాగుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 454లో ఉన్న 350 ఎకరాల భూదాన భూములపై సర్వే నిర్వహించాలని కోరుతూ తహసీల్దార్ భగవాన్ రెడ్డికి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వే చేయించి, మిగులు భూమిని పేదలకు పంచాలన్నారు. నాగేశ్వరరావు , ఉమర్, కృష్ణ, సత్యనారాయణ, నాగరాజు ఉన్నారు.

ఆదివాసీలకు కుల ధ్రువపత్రాలు ఇవ్వాలి



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

చర్ల: వలస ఆదివాసీలకు తక్షణమే ఎస్టీ కులధ్రువపత్రాలు ఇవ్వాలని బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గర్రాల దుర్గా భవాని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్టీ నాయకులు మండలంలోని వలస ఆదివాసీ గ్రామమైన సింగసముద్రంలో పర్యటించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, మండల అధ్యక్షుడు గోగికార్ రామలక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కొండా కౌశిక్, కార్యదర్శి గుర్రాల విజయ్‌కుమార్ నాయకులు చెన్నం మోహన్‌రావు, జహీరుద్దీన్ బాషా, మొడెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం..

మణుగూరు రూరల్ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ ప్రాంతంలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిశాంత్‌రావు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, వసతిగృహ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: వినాయకపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలోని గురుకులాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. స్థానిక మైనార్టీ బాలికల ఇంటర్ కళాశాల, బీసీ బాలుర గురుకుల పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆక్రమణలను తొలగించాలి

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు ఆక్రమించి, డ్రెయినేజీ ఔటెట్లను మూసివేసి దుకాణాలు, కాంప్లెక్స్‌లు, ఇతర నిర్మాణాలు చేసుకున్న వారికి మంగళవారం ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, గ్యాంగ్‌మెన్ రామకృష్ణ నోటీసులు అందజేశారు. వారం రోజుల్లో ఆక్రమణలు తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆర్అండ్‌బీ వారే తొలగిస్తే దానికి సంబంధించిన ఖర్చు యజమానులే భరించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

భద్రాచలంటౌన్: మున్సిపల్, పంచాయతీ, కేజీబీవీ, మధ్యాహ్న భోజనం, ఆశా, అంగన్‌వాడీ తదితర రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోనెల రమేష్, నూపా భాస్కర్, పాయం వెంకన్న, వేల్పుల రమేష్, సాయన్న పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచాలి

దుమ్ముగూడెం: మండలంలోని రైతులకు కావాల్సిన యూరియాను అధికారులు సకాలంలో అందించాలని ఏఎస్పీ జిల్లా జాయింట్ సెక్రటరీ సోందె మల్లు డిమాండ్ చేశారు. మంగళవారం దుమ్ముగూడెం గ్రామంలోని సొసైటీ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంత రైతులకు యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నారని, సొసైటీ కార్యాలయం ముందు పడిగాపులు గాసినా ఎరువు దొరికే పరిస్థితి లేదన్నారు. కణితి లక్ష్మణ్, తెల్లం భీమరాజు, పెనుబల్లి ప్రసాద్, పూనెం రామ్మూర్తి, కనితి శంకర్, ముసలయ్య ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

కరకగూడెం: సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండల పరిధిలోని చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

దమ్మపేట: సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. నాయకులు అమర్లపూడి రాము, కుర్సం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, బొంత కుమార్, లక్ష్మయ్య ఉన్నారు.

పాఠశాలకు కొత్త భవనం నిర్మించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: మండలంలోని చెరువుసింగారం ప్రాథమిక పాఠశాలలోని శిథిలావస్థ భవనం ప్రమాదకరంగా మారిందని, దానిని తొలగించి కొత్త భవనం నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు గోడలు కూలిన పాఠశాలను మంగళవారం పరిశీలించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నిసార్లు పాఠశాల దుస్థితిపై విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సురేష్, చెర్పా రాజు, వీరస్వామి, సున్నం లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు ఫొటోగ్రఫీ పితామహుడు డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సమస్యలపై చర్చించారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: వేడుకల్లో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు



మణుగూరు టౌన్: నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



దుమ్ముగూడెంలో..



కరకగూడెంలో..



దమ్మపేటలో..



ములకలపల్లిలో..